# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం : 

**విజయవాడ,**

**తేది : 7 జనవరి, 2022.**

ఉద్యోగ సంఘాల కోర్కెను దృష్టిలో పెట్టుకొని కనీసం 27 శాతం ఫిట్‌మెంట్‌తో పి.ఆర్.సి అమలు జరిపేందుకు ముఖ్యమంత్రి పునరాలోచించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గారు అధికారంలోకి వచ్చాక 27 శాతం ఇంటీరియం రిలీఫ్‌ను ప్రకటించారు. ఇప్పుడు దాన్ని కూడా తగ్గించటం అన్యాయం. దాంతోపాటు హెచ్.ఆర్.ఏ ను తగ్గించాలనే ప్రతిపాదన కూడా ఉద్యోగులకు ఆశాభంగం కలిగిస్తున్నది. మొత్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న పి.ఆర్.సి. వారిని తీవ్ర నిరాశకు గురి చేసింది. కనుక ముఖ్యమంత్రి ఫిట్‌మెంట్‌పై ఉద్యోగులు కోరిన విధంగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను కూడా పి.ఆర్.సి. పరిధిలోకి తీసుకువచ్చి వారి సర్వీసులను క్రమబద్ధీకరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలు ప్రకటించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ ను ఉపసంహరించుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**

రాష్ట్ర కార్యదర్శి